REGD: NO. H. 18 · విడిప్రతి 0-20 న. పై. · 24-4-64 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36 ] · సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి · [ సంచిక 17

## మెహతాకు మంత్రిత్వం?

ప్లానింగ్ కమిషన్ వుపాధ్యక్షులు శ్రీ అశోక మెహతాకు కేంద్ర మంత్రివర్గంలో స్థానమివ్వబోతున్నారని రూఢిగా తెలుస్తున్నది.

పూర్తి క్యాబినెట్ మంత్రిగా శ్రీ మెహతాకు ప్లానింగ్ శాఖను ఇస్తారట. ఈ మంత్రిత్వ బాధ్యతతోబాటు ప్లానింగ్ కమిషన్ ప్రస్తుత హోదాను కూడా నిర్వహిస్తారట. ఈ విషయమై వారం పది రోజుల్లోనే ఒక ప్రకటన వెలువడుతుందని తెలుస్తున్నది. ఈలోగానే వీరు తన అనుయాయులతోసహా కాంగ్రెసులో చేరనున్నారట.

# శ్రీ ఏ. సి. కి పంచాయతీరాజ్య శాఖ?

## పరిశ్రమలశాఖలోని కుళ్లును కడిగివేయాలని ముఖ్యమంత్రిపట్టుదల: డాక్టరు చెన్నారెడ్డికి అర్థికశాఖ? వి. బి. రాజుకు మంత్రిత్వం?

( మా హైదరాబాదు విలేఖరి )

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి పరిశ్రమలశాఖలో క్రమక్రమంగా పేరుకుంటున్న కుళ్ళును తొలగించాలనే పట్టుదల కలిగినట్లు తెలుస్తున్నది.

ఇందుకు మొదటిమెట్టు డాక్టర్ మన్నేనారాయణ లక్ష్మీనరసయ్యగారిని పరిశ్రమలశాఖాధిపత్యంనుండి తొలగించడం. కొంతకాలం ముఖ్యమంత్రే ఈశాఖ బాధ్యతనుకూడా వహించవచ్చును. ఏ. సి. సుబ్బారెడ్డిగారికికూడా పరిశ్రమలశాఖను నిర్వహించాలనేకోరికవుంది. కాని యిది నెరవేరకపోవచ్చు.

విద్యుచ్ఛక్తిబోర్డు మొదట యేర్పడినప్పుడు విద్యుదుత్పాదన, కొత్తప్రాజెక్టుల పరిశోధన, నిర్మాణం, నిర్వహణలను ప్రభుత్వంలోవుంచుకొని కేవలం విద్యుత్ పంపిణీనిమాత్రం బోర్డుకు అప్పగించారు. మొదట పబ్లిక్‌వర్క్సుశాఖ కార్యదర్శినే దీనికి ఛైర్మన్‌గా వేశారుకూడా. కాని మాజీ మంత్రి జె. వి. నరసింగరావు మళ్లీ ఎన్నికలో ఓడిపోయి, సంజీవరెడ్డిగారికి ఒక సమస్యగా పరిణమించినప్పుడు ఆయన్ను బోర్డుకు ఛైర్మన్‌గా వేయదమేగాకుండా, ఛైర్మన్‌గా మంత్రితోసమానమైన హోదా యేర్పాటుచేసి, బోర్డుఅధికారాలను విస్తృత పరచారు. కొత్తప్రాజెక్టుల పరిశోధన, ప్రాజెక్టుల నిర్మాణం, ఉత్పాదనసంపిణీ కూడా బోర్డుకు అప్పగించారు. అప్పటి నుంచి విద్యుచ్ఛక్తి సంబంధించినంతవరకు 'ఏ. సి.' కి పనులు బాధ్యతలు లేకుండా పోయాయి.

భారతప్రభుత్వం కోరినట్లుగా రివర్ బోర్డులు, ఇరిగేషన్‌బోర్డుకూడా (ప్రస్తుతం ఇరిగేషన్ ఎడ్వైజరీబోర్డుమాత్రమేవుంది) ఏర్పడితే, ఇప్పుడున్న బాధ్యతలుకూడా తమనుండిపోవు కాబట్టి పబ్లిక్‌వర్క్సుశాఖ బాధ్యతను తొలగించి, తమ శక్తిసామర్థ్యాలకుతగిన మరోశాఖను, పరిశ్రమలశాఖలాంటిదాన్ని, తమకివ్వమని సుబ్బారెడ్డిగారు కొంతకాలంక్రితమే ముఖ్యమంత్రిని కోరారట.

'ఏ. సి.' కోరిక ప్రకారం పరిశ్రమలశాఖను ఆయనకు బ్రహ్మానందరెడ్డిగారు ఇవ్వకపోవచ్చును. కాని తమస్వాధీనంలో ప్రస్తుతముంటున్న ఆర్థిక శాఖను డాక్టర్ చెన్నారెడ్డికి ఇచ్చి, చెన్నారెడ్డిగారు నిర్వహిస్తున్న పంచాయతీ రాజ్యంశాఖ 'ఏ.సి.'కి బదిలీ కావచ్చును. వి. బి. రాజుగారు మంత్రివర్గంలో చేరడం ఖాయంగా కనపడుతున్నది కనుక, ఆయనకు ప్లానింగ్ శాఖను ఇవ్వవచ్చును.

గత రెండు సంవత్సరాలలో పరిశ్రమల శాఖకు సంబంధించినంతవరకు నీలం సంజీవరెడ్డిగారు, ముఖ్యమంత్రి పదవిని రెండవసారిగా చేబట్టినప్పుడు, 'శుభ్రమైన, సమర్థవంతమైన' పరిపాలన ప్రజలకిస్తామని చేసిన వాగ్దానం వీమాత్రం చెల్లలేదంటే అతిశయోక్తి కాదు. చిన్న పరిశ్రమలకు ముడిపదార్థాల పంపిణీ దగ్గరనుంచి, ఇండస్ట్రియల్ ఎస్టేట్లలో, వర్కుషాపులకు వసతి కల్పించడందాకా, అంతా కుళ్ళేనని చెప్పవచ్చు. అవినీతి, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతంలాంటివి ఈ శాఖలో పరిపాటై పోయాయి. ప్రతిజిల్లాలోకూడా, ముఖ్యంగా

—కొరకు 7.వ పేజీలో



పరిశ్రమలమంత్రి
డాక్టరు లక్ష్మీనరసయ్య

## పాయ్‌స్థానంలో ప్రధాన కార్యదర్శి ఎవరు?

### అనంతరామన్? లేక అయ్యంగార్?

మరి రెండు మాసాలలో పురుషోత్తం పాయ్‌గారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవిని విరమించి రిటైర్ అవుతారు. ఆ తరువాత ఆయన టారిఫ్ కమిషన్ అధ్యక్షత వహించవచ్చునని తెలుస్తున్నది. పాయ్‌గారు దాదాపు 40 సంవత్సరాలు ఐ. సి. యస్. ఉద్యోగిగా కార్యనిర్వహణ చేశారు. ఈ కాలంలో హెచ్చుభాగం ఆయన ఆంధ్రజిల్లాల్లో నేగడిపారు. హైదరాబాద్‌లో ఆయనొక ఇల్లును ఈమధ్యనే కట్టుకున్నారు. ఇక్కడే స్థిరపడాలని వారి ఉద్దేశం.

ఆయన స్థానంలో ఎవరిని ప్రధాన కార్యదర్శిగా వేయాలో ప్రభుత్వం ఇంకా నిర్ణయించుకోలేదు. పాయ్‌గారి అనంతరం ప్రస్తుతం రెవిన్యూబోర్డు ప్రథమ సభ్యుడుగావున్న కె. ఎన్. అనంతరామన్‌గారు సీనియర్ ఉద్యోగి. ఆ తరువాత హోం సెక్రెటరీగావున్న యస్. పి. అయ్యంగార్ వస్తారు. కాని రెవెన్యూబోర్డు రెండవ సభ్యులుగా ఉన్న ఎం. టి. రాజుగారు ప్రధాన కార్యదర్శిపదవికై ప్రయత్నంచేస్తున్నారనీ, ఆయనకీపదవి లభింపజేయడానికి పలుకుబడికలవారు యత్నిస్తున్నారనీ తెలుస్తున్నది.

రెవెన్యూబోర్డు ప్రథమసభ్యుని హోదా, ప్రధాన కార్యదర్శి హోదా రెండూ సమానం. అనంతరామన్‌గారిని ప్రధాన కార్యదర్శిగా నియమించే ఉద్దేశం ఏ కారణం చేతనైనా ప్రభుత్వానికి లేకపోయినట్లయితే తనకా పదవిని ఇవ్వవలసిందని ఎస్. వీ.

—కొరకు 7 వ పేజీలో

SHORTLY OPENING

**ANDHRA PHARMA DISTRIBUTORS,**

(Whole Sale Medical Dealers)

TRUNK ROAD — NELLORE.

*Managing Partner*

C. C. Subbarayudu Setty.

**Distributors for:**

A. M. A. LABORATORIES (P) LTD.
HYDERABAD-16.

## 20 రోజులు మాత్రమే!

**20-4-64 మొదలు 9-5-64 వరకు**

ఈ క్రింది కనుపరిచిన విధంగా

| | |
|---|---|
| 1. వ్యాపారస్తులకు | ఉచితముగా యివ్వబడును |
| 1 కిలో కాఫీపొడి కొన్నవారికి – | 100 గ్రా. కాఫీపొడి వుచితం |
| 1 కిలో వక్కపొడి కొన్నవారికి – | 100 గ్రా. వక్కపొడి వుచితం |
| 1 డజను శాంపిలు వక్కపొడికి – | 1 ప్యాకెట్టు వక్కపొడి వుచితం |
| 2. వినియోగదారులకు | |
| 200 గ్రా. స్పెషల్ కాఫీ కొన్నవారికి– | 25 గ్రా. వక్కపొడి వుచితం |
| 3. హోటల్సువారికి | |
| హోటలు కాఫీపొడిగాని, హోటలు స్పెషల్ కాఫీపొడిగాని కొన్నవారికి | 20 కిలోలు కొన్నవారికి బిల్లులు యివ్వబడును. ఆ బిల్లులు చూపించిన వారికి 20" యించెలు సూటుకేసు యివ్వబడును. |

అదే దామాషాగా ఎన్ని కిలోలు కొన్నవారికి అన్ని యించెల సూటుకేసులు యివ్వబడును.

సూటు కేసులు మా షాపులో చూడవచ్చును.

కాఫీహోటలువారికి కాఫీ కొన్నపుడు యిచ్చే బిల్లులు చూపించి 10-5-64 తేదిన సూటుకేసులు తీసుకొనిపోవచ్చును.

**నిర్మల కాఫీ వర్క్సు**

(1) పి. సి. పార్కు దగ్గర ట్రంకురోడ్డు—నెల్లూరు * (2) తిప్పరాజువారిసత్రం దగ్గర ట్రంకురోడ్డు—నెల్లూరు

ఫోన్ : 280.

